వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

కొల్చారం, మే 7 (ప్రభాతవార్త): వ్యవసాయంలో నూతన టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. గురువారం కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జరిగిన రైతు వరము సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ దేశం వ్యవసాయ ఆధారితమైందని, రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. నూతన వంగడాలు, ఆధునిక పనిముట్లు, వ్యవసాయ యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తిని పెంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం : మాజీ ఎమ్మెల్యే

హుస్నాబాద్ రూరల్, మే 7, ప్రభాతవార్త:

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల దాడి అమానుషమని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై డ్రగ్స్ ఆరో పణలు చేస్తూ బీజేపీ, కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపార్థం చేసుకుని బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని అన్నారు.

క్యాంపు కార్యాలయంపై దాడి చేయడమే కాకుండా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. రాజ కీయ విభేదాలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలి తప్ప భౌతిక దాడు లకు దిగడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని విమర్శించారు. ఇలాంటి చర్యలు బీజేపీ నాయకుల నియంతృత్వ ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయం, వాహనంపై దాడిచేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈవీఎం గోడౌన్లను పరిశీలిస్తున్న అడిషనల్ సీఈవో జిల్లా కలెక్టర్

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సీఈవో, జిల్లా కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. సాధా రణ తనిఖీల్లో భాగంగా ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, గోడౌన్ నిర్వహణ, తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోడౌన్ సీళ్లను తనిఖీ చేసి, అక్కడ ఏర్పాటుచేసిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్య వేక్షణ, భద్రతా ప్రమాణాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుంది

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట రూరల్, మే 7, ప్రభాతవార్త : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలుచేస్తుందని త్వరగా లోడింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సిద్ది పేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు, తోర్నాల గ్రామాలలోని కొను గోలు కేంద్రాలను ఆమె తనిఖీచేసి మాట్లాడారు. జిల్లాలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతుందన్నారు. ఎఎంసిల లో మక్కలు, ధాన్యం ఒకేసారి రావడంవల్ల కొనుగోలులో కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని ఐకెపి, ప్యాక్స్ సెంటర్లలో కొనుగోలు వేగవంతంగా జరుగుతుందన్నారు. తేమ శాతం రాగానే తాలు తీసిన వెంటనే గన్నీలలోనింపి లోడింగ్ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా లారీల కొరత లేదన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని కొను గోలు చేస్తామన్నారు. రైతులు సంయమనం పాటించాలని ధర్నాలు, రాస్తా రోకోలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనంలేదని సహకరించాలన్నారు.

సిఈఐఆర్ పోర్టల్ వినియోగంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ : సిపి రష్మీ పెరుమాళ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేస్తున్న సీపీ తదితరులు

సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఈ ఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని సీపీ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. పోగొట్టుకున్న చరవాణిల కోసం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి రూ.12 లక్షల విలువచేసే 127 మొబైల్ ఫోన్లను రికవరీచేసి గురువారం సీపీ కార్యా లయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్‌ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన సెల్‌ఫోన్ త్వరగా పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్‌సైట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో ప్రజలు సబంధిత పోలీసు స్టేషన్‌లో వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందన్నారు. పోయిన సెల్‌ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 344 ఫోన్లు రికవరి చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. మొబైల్ పోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన సీఈఐఆర్ బృందం మొగిలి, రమేష్, రాజిరెడ్డి, హరిక్రిష్ణ, స్వామి, శ్రీకాంత్, సీఈఐఆర్ కానిస్టేబుల్‌ను సీపీ అభినందించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు కుశాల్కార్, రవీందర్‌రెడ్డి, నర్సింలు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి

-ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మే 7 (ప్రభాతవార్త):

కరీంనగర్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాల యంపై విచక్షణా రహితంగా కర్రలతో, రాడ్‌లతో దాడికి పాల్పడిన బిజెపి రౌడీలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ బిజెపి నాయకులను ఉసిగొలిపి క్యాంప్ కార్యాలయంపై దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం పట్ల ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. దాడులు చేయడం సంస్కారం కాదని, ప్రజా స్వామ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం చెప్పాల్సిన బాధ్యతా యుతమైన పదవుల్లో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. బిజెపి దాడిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆస్తులు, ఫర్నీచర్, కారు అద్దాలు ధ్వంసం చేశారన్నారు. ఈ దాడిని తీవ్రం గా ఖండిస్తున్నామని, దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

లాభదాయక పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి మున్సిపాలిటీ , మే 7, ప్రభాతవార్త

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

రైతులు డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంట లను సాగుచేయాలని సంగారెడ్డిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 4 నుంచి నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రం సమీపంలోని పోతిరెడ్డిపల్లి రైతువేదికలో వ్యవ సాయ, విద్యుత్, రెడ్‌కోశాఖల సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక పద్ధతులు, మార్కెట్ అవసరాలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు అవగాహన పెంపొందించుకుని వ్యవసాయం చేయా లన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పిఎం కుసుమ్ కాంపొనెంట్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని రైతులు నిరం తర ఆదాయం పొందేలా ముందుకు రావాలని సూచించారు. అదేవిధంగా ఆయిల్‌పామ్ సాగు మంచి లాభదాయకమైన పంట అని, భూమి, బోరు సౌకర్యం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తున్నందున రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయా నికి సంబంధించి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావా లని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఏ పంటలు సాగచేస్తున్నారని, ఎన్ని ఎకరాలు ఉంది, బోరు సౌకర్యం ఉందా అని ఆరా తీశారు. జహీరా బాద్, సదాశివపేట, వట్‌పల్లి ప్రాంతాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కొందరు రైతులు కోరగా, ఆ దిశగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న డ్రోన్లు, కట్టర్లు, స్ప్రేయర్లు తదితర వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల విని యోగంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్‌శాఖ అధికారులు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లవద్ద పాటిం చాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రెడ్ కో, వ్యవసాయ శాఖ అధికారులు పీఎం కుసుమ్ కాంపొనెంట్ పథకం గురించి, ప్రభుత్వం అంది స్తున్న సబ్సిడీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు, ఏవోలు, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
-హెట్రో, న్యూల్యాండ్ పరిశ్రమల సహకారంతో అభివృద్ధి పనులు
-గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-పటాన్‌చెరులో చెరువు అభివృద్ధికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, మే 7, ప్రభాతవార్త:

గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉం దని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో రూ. 80 లక్షల నిధులతో చేపట్టనున్న మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణ పను లకు, పశువుల ఆసుపత్రిలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ.33లక్షల వ్యయంతో నిర్మించ నున్న అదనపుగదుల పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అం దించాలనే లక్ష్యంతో మున్సిపల్ కార్యాలయానికి అదనపు అంతస్తుల నిర్మాణం చేపట్టినట్లు తెలి పారు. పరిపాలన సౌల భ్యం పెరగడంతోపాటు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందే అవకాశం ఉంటుందన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తా మని చెప్పారు. అభివృద్ధి పనులకు నిధులు కేటా యించిన హెట్రో, న్యూల్యాండ్ పరిశ్రమల యాజ మాన్యాలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. భవి ష్యత్తులోనూ సామాజిక బాధ్యతలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యగోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, తహసీల్దార్ పరమేశం, ఎంపి డివో ఉమాదేవి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, హుస్సేన్, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాకిచెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్...

పటాన్‌చెరు, మే 7, ప్రభాతవార్త:

చెరువుల సంరక్షణకు శరవేగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకిచెరువులో రూ. 70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ, వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్‌పరిధిలోని తిమ్మక్క చెరువు, జెపికాలనీ డివిజన్ పరిధిలోని దోషం చెరువుల లోను ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో అతి త్వరలో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారం భించనున్నట్లు తెలిపారు. గుర్రపుడెక్క తొలగించడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరగ డంతోపాటు చెరువుల పరిశుభ్రత మెరుగుపడటం, భూ గర్భజలాల మట్టంపెరగడంవంటి లాభాలు జరుగు తాయని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, సపానదేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయ కులు నివార్తి, ఎట్టయ్య, టప్ప కుమార్, నర్రా బిక్షపతి, వెంకటేష్, సత్తయ్య, రామ్మోహన్, ఎఈ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ములుగు, మే 7 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ గణేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేసుకొని వివాహాన్ని అడ్డుకొని నిలిపివేశారు. బాల్య వివాహం వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై కుటుంబసభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహం జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు. బాలల భవిష్యత్తు, విద్య మరియు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టేందుకు సహకరించాలని కోరారు. అలాగే బాలలపై ఎలాంటి సమస్యలు తెలిసినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కుటుంబసభ్యులకు నోటీసును అందజేస్తున్న అధికారులు

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ ధర్నా

చేర్యాల, మే 7, ప్రభాతవార్త : వడ్లు, మొక్క జొన్నలను కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యం లో రైతులతో కలిసి గురువారం చేర్యాల వ్యవ సాయ మార్కెట్ ఎదుట జాతీయ రహదారిపై గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లు, మొక్క జొన్న అమ్మకానికి చేర్యాల మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి నెలరోజులు అవుతున్నా గన్ని సంచులు, తాలు పట్టే మిషన్లు అందుబాటులో లేవని, రైతు లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రైవేట్ తాలు మిషన్లను ఆశ్ర యించి గంటకు రూ.1000 ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గన్ని సంచులు అందుబాటులో లేకపోవడంతో బయట కొనుగోలు చేయాల్సిన పరి స్థితి నెలకొందన్నారు. మార్కెట్‌లో జల్లి మిషన్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు, పరదలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వర్షా భావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రైతులను ఏకంచేసి పెద్దఎత్తున ఉద్యమిస్తా మని హెచ్చరించారు. రోడ్డుపై ఎక్కడికక్కడే పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో సిఐ బానోతు రమేష్‌నాయక్ అక్కడికిచేరుకొని తహసీల్దార్ దిలీప్ నాయక్‌తో మాట్లాడారు. త్వరగా ధాన్యం కొను గోలు చేసేలా చర్యలు తీసుకుంటామని నచ్చచెప్ప డంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, కార్యవర్గ సభ్యులు సుంకోజు రజిత, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, బింగి పోషయ్య, కర్రె పరమేష్, రైతులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

మంత్రి నుంచి నియామకం పత్రాన్ని అందుకుంటున్న గోపికృష్ణ

సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా పూజల గోపికృష్ణ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా సిద్దిపేట పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పూజల గోపికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం హైదారాబాద్‌లో కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి నుంచి పూజల హరికృష్ణ నియామకం ప్రతాన్ని అందుకు న్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పార్టీ నాయకులకు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఆత్మకమిటీ సభ్యులుగా 27 మందిని నియమించారు. పులుగుర్ల రజిత, గణపురం సంతోషి, ఉమా దేవి, అఖిల, గూడెపు దేవలక్ష్మి, సంగీత, స్రవంతి, పోచవ్వ, బాలయ్య, అంజిరెడ్డి, రాజకుమార్, లక్ష్మినారాయణ, మహమ్మద్ అజ్మత్ అలీ, రాకేష్ యాదవ్, సీతబాలు, కనకయ్య, ఎల్లయ్య, శ్రవణ్, బాబు, శివకుమార్, కనకయ్య, నాగరాజు, ఉడుత ప్రశాంత్, శ్రీనివాస్, తిరుపతి, పి.వెంకటేష్ లను నియమించారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, కలీం, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్, ఆశోక్, అమర్, తిరుపతి పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

డిసిసి అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి

గజ్వేల్ టౌన్, మే 7 (ప్రభాతవార్త): పేదల సొంతింటి కలను ఇందిరమ్మ గృహం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని డిసిసి అధ్య క్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులతో పాటు గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జూపల్లి కరుణాకర్, సీనిర్ నాయకులు లక్ష్మణ్, మల్లికార్జున్, శ్రీకాంత్, సత్యనారాయణ, భద్రప్ప, కరుణాకర్, రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

గజ్వేల్, మే 7 (ప్రభాతవార్త): పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పేర్కొన్నారు. గురు వారం గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో ఎర్ర రాజేష్ నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.షరీఫ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, రూ.500లకే గ్యాస్, రేషన్‌కార్డు మంజూరు, సన్న బియ్యం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 35 వేల ఇళ్లను మంజూరు చేయగా 80 శాతం మంది లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలి పారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి దంపతులకు నూతన వస్త్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, జిల్లా మైనార్టీ మాజీ అధ్యక్షుడు సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, మామిడి సురేష్‌గౌడ్, పెర్క నాగరాజు, గోపిశెట్టి అశోక్ కుమార్, డాక్టర్ రాజు, ఫణి, కుర్రె మహేందర్‌రెడ్డి, జమాల్‌పూర్ సతీష్, మాజీ ఎంపిటిసి పూదరి రాజలింగం, డ్రైవర్ రాములు, శ్రావణ్ కుమార్, గుండు మల్లేశం, శీర్ల కృష్ణ, మంగలి పాండే తదితరులు పాల్గొన్నారు.

'వార్త'కు స్పందన

పందిళ్ల వంతెన వద్ద తాత్కాలిక హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

హుస్నాబాద్ రూరల్, మే 7, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలం పందిళ్ల వంతెన వద్ద ఇటీవల 'ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా' శీర్షికతో ప్రచురితమైన 'వార్త'కు అధికారులు స్పందించారు. పందిళ్ల వంతెన వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో భద్రతా చర్యలు తీసుకోవాలంటూ వాహనదారులు, ప్రయాణికులు డిమాండ్ చేయగా 'ప్రభాతవార్త' వంతెన వద్ద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, రోడ్ మార్కింగ్స్ లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రస్తావించింది. ఈ కథనానికి స్పందించిన జాతీయ రహదారి నెంబర్ 765 డిజి అధికారులు, కాంట్రాక్టర్ బుధవారం అక్కడికి చేరుకుని తాత్కాలిక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వంతెన సమీపంలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనదారులు కొంత ఊరట వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ బోర్డులు డ్రైవర్లకు అప్రమత్తత కలిగించే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే తాత్కాలిక బోర్డులతో సరిపెట్ట కుండా, శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వంతెన వద్ద స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, స్పష్టమైన రోడ్ మార్కింగ్స్ ఏర్పాటు చేసి భవిష్యత్తు లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తాత్కాలిక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

చిన్నకోడూరు, మే 7, ప్రభాతవార్త : ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో సత మతమై ఒక వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన పాకాల శ్రీధర్ రెడ్డి(46) దాబా మీదగల పెంట్‌హౌస్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా సిద్దిపేట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే శ్రీధర్‌రెడ్డి మృతి చెందినట్లు నిర్ధారిం చారు. మృతుడికి భార్య మాధవి, కుమారుడు హేమంత్‌రెడ్డి ఉన్నారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధంచేసిన కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి, మే 7, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెల్దుర్తిలో గురువారం నర్సాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తావద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వరంగల్ రైతుసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలుచేస్తే ఊరుకోబోమన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, అందులో విడతలవారీగా రైతులకు చేరువవుతుందని, బిఆర్ఎస్ వారు కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇకనుండి మా కార్యకర్తలు ఊరుకోరని వారన్నారు.

గంజాయి రవాణాపై గట్టి నిఘా

అల్లాదుర్గం, మే 7, ప్రభాతవార్త:
గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సిఐ (డిటిఎఫ్) గోపాల్‌నాయక్ తెలిపారు. అల్లాదుర్గం మండల పరిధిలోని ఐబిచౌరస్తాలో గురువారం జాతీయరహదారిపై వాహనాలు తనిఖీ నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్‌పై ఎక్సైజ్‌శాఖ గట్టి నిఘాచేపడుతుందన్నారు. గంజాయిరవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాంకేతిక సహాయంతో గంజాయి సాగును ధ్వంసం చేస్తున్నామని, గంజాయి సాగుచేసినా, రవాణాచేసినా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

పిఎసిఎస్ సభ్యుల పదవీకాలం పొడగింపు

అల్లాదుర్గం, మే 7, ప్రభాతవార్త:
మండల ప్రాథమిక వ్యవసాయసంఘం అధ్యక్షులు, డైరెక్టర్ల పదవీ కాలం పొడగించటంతో గురువారం పిఎసిఎస్ కార్యాలయంలో వారు బాధ్యతలు తీసుకున్నారు. 2025 సంవత్సరం కొనసాగిన పాలకవర్గానికి తిరిగి బాధ్యతలు అప్పజెప్పాలని హైకోర్టు ఆదేశాలతో జిల్లా అధికారుల సూచనలతో వారు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ దుర్గారెడ్డి, డైరెక్టర్లు గంగాలి నీల, పుండరీకం, పరితనాయక్, చెన్నప్ప, ఇప్ప లక్ష్మయ్య, రమేష్, సొసైటీ సిఈవో శివగౌడ్, సభ్యులు నాగయ్య, సాయిబాబ, బిఆర్ఎస్ నాయకులు క్రిష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు పండించాలి

-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

జోగిపేట, మే 7, ప్రభాతవార్త:
రైతులు ఆధునికపద్ధతిలో సాగుచేసే దిశగా ముందుకు సాగాలని, అందుకోసం వ్యవసాయ పనిముట్లను, యంత్రాలను సబ్సిడీమీద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందచేయటం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు. రైతు మహోత్సవంలో భాగంగా జోగిపేట మార్కెట్‌యార్డు ఆవరణలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ ఎం. జగన్మోహన్‌రెడ్డి, ఆత్మకమిటి ఛైర్మెన్ మల్లారెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు అరుణ, ఏడిఏ రమాదేవి, ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్, ఏఇఓ శ్రీమరి, చైతన్య, ప్రవీణ, సమత పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

-అహ్మద్‌నగర్ సర్పంచ్ మధుకర్‌రెడ్డి

నర్సాపూర్, మే 7, ప్రభాతవార్త:
నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రం ఏర్పాటుచేయాలని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, అహ్మద్‌నగర్ సర్పంచ్ మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అహ్మద్ నగర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలుకేంద్రం ఏర్పాటు చేయగా అట్టి కొనుగోలు కేంద్రంలో నిర్వహణ సక్రమంగా లేక రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలుచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ మేరకు గ్రామంలో గ్రామసభ నిర్వహించి గ్రామస్థుల సమక్షంలో తీర్మానంచేయడం జరిగిందన్నారు. తీర్మానం కాపీని జిల్లా అదనపు కలెక్టర్‌కు అందజేశామని తెలిపారు. ఈ మేరకు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రంతోపాటు ఐ.కె.పి ఆధ్వర్యంలో కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ధాన్యంకొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించాలని గ్రామసర్పంచ్ మధుకర్‌రెడ్డితో పాటు గ్రామస్థులు అధికారులను కోరారు.

రైతులు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

-నర్సాపూర్ వ్యవసాయశాఖ ఏడిఏ సంధ్యారాణి

నర్సాపూర్, మే 7, ప్రభాతవార్త:
వ్యవసాయశాఖద్వారా అందించే సబ్సిడీలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఏడిఏ సంధ్యారాణి సూచించారు గురువారం నర్సాపూర్ రైతువేదికలో 99రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ సౌరవిద్యుత్ కేంద్రాలు పీఎం కుసుమ్, వ్యవసాయ యాంత్రీకరణ డ్రోన్స్ అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ సంధ్యారాణి మాట్లాడుతూ గత సంవత్సరం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై నర్సాపూర్ మండలంలో 104 మంది రైతులకు వివిధ రకాల యంత్ర పరికరాలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏవో దీపిక, ఏఈ రమణమూర్తి, ఏఈఓ లు మోహన్, తేజస్విని, దుర్గాప్రసాద్, రైతుల పాల్గొన్నారు.

అచ్చంపేటలో నూతన ట్రాన్స్‌ఫార్మర్

నర్సాపూర్ మే 7, ప్రభాతవార్త :
నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ నీరుడు తుల్చమ్మ బిక్షపతి ఆధ్వర్యంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి ట్యాంకుల కోసం పాత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి లో వోల్టేజ్ కరెంట్ రావడంతో ట్యాంకులోకి నీరు చేరకపోవడంతో త్రాగునీటి కోసం గ్రామస్తులు గత నెలరోజుల నుంచి అనేక అవస్థలు పడ్డారు. ఇన్ని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి విద్యుత్ శాఖ డి ఈ ఏడీల దృష్టికి తెచ్చి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని వినతి చేశారు. ఇందుకు స్పందించిన డి ఈ, ఏడి రమణారెడ్డి స్పందించి గ్రామానికి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నవీన్ వార్డు మెంబర్లు నరసమ్మ భూమయ్య, ప్రవీణ్, గ్రామ పెద్దలు పాల నరసయ్య,రోటం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి, హానికరమైన చెత్తను వేరుచేయాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి మ్రరాజుయాదవ్

నర్సాపూర్ మే 7, ప్రభాతవార్త :
ప్రజలు తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలో వేయాలని మున్సిపల్ చైర్మన్ లక్ష్మి మ్రరాజుయాదవ్ సూచించారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు తడి, పొడి చెత్తను వేరుచేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిఫల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్ నిరంజన్ దాస్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ పవిత్రత పరిరక్షించాలని భక్తుల డిమాండ్

ఆలయ ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సంజీవరెడ్డి నగర్, మే 7, ప్రభాతవార్త:
బల్కంపేట శ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ పవిత్రతను పరిరక్షించాలని ట్రస్ట్ బోర్డు సభ్యులు, భక్తులు ఆలయ గురువారం ఈవోకు విజ్ఞప్తి చేశారు. ఆలయ సంప్రదాయాలు, గర్భగుడి పవిత్రతకు భంగం కలగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బల్కంపేట శ్రీశ్రీ ఎల్లమ్మ దేవాలయం తెలంగాణలో అత్యంత పురాతన, ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి తరలివస్తుంటారని పేర్కొన్నారు. ఆలయ గర్భగుడి అత్యంత పవిత్రమైన ప్రదేశమని, అక్కడ అమలులో ఉన్న నియమాలు, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఇటీవల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన అనుచరులతో కలిసి గర్భగుడిలోకి ప్రవేశించారని, ఇది ఆలయ నియమావళికి విరుద్ధమని భక్తులు ఆరోపించారు. ఈ ఘటన భక్తుల్లో ఆందోళన కలిగించిందని తెలిపారు. ఈ ఘటనపై ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గర్భగుడి వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని కోరారు. ముఖ్యంగా గర్భగుడి వద్ద ఉన్న ఇత్తడి పైపులకు వెల్డింగ్ చేయించి ఎవరూ అనధికారికంగా లోపలికి ప్రవేశించకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఘటనకు బాధ్యులైన అధికారులపై, నియమావళిని ఉల్లంఘించిన వారిపై షోకాజ్ నోటీసులు జారీ చేసి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, పవిత్రతను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రాజ్, రవి కిరణ్, శ్రీకాంత్ యాదవ్, అమృత, ఎస్ఎస్ రావు, రవి, ప్రతాప్ నాయక్, పద్మావతి, నరేష్, అండాలు, వినోద్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణతో మార్మోగుతున్న చిక్కడపల్లి వీధులు

వాహనసేవలో పాల్గొన్న ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, భక్తులు

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సమస్త వాహనాలలో సర్వశ్రేష్ఠమైంది గరుడ వాహనం. గరుడ వాహనంపై ఊరేగే స్వామి వారిని దర్శించుకుంటే.. ఈతి బాధల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. అత్యంత కీలకమైనదిగా భావించే గరుడ వాహన సేవలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కన్నులకు ఆనందం కలిగిస్తూ మాడవీధుల్లో దేదీప్యమాన కాంతులతో గరుడ వాహనంపై శ్రీవారు కొంగు బంగారంగా భక్తులను అనుగ్రహించారు. ఈ సేవను వీక్షించడానికి వచ్చిన భక్తులతో మాడ వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. ఎటువైపు చూసిన గోవిందా గోవిందా అనే నామస్మరణం వినిపిస్తోంది. గరుడ సేవకు అత్యధికంగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఆలయం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాంచరాత్రాగమ శాస్త్రోనుసారంగా క్షేత్రసాంపప్రదాయంగా అలయం వ్యవస్థాపక వంశీయులు అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, సహాయ కమీషనర్ వి.అంబుజ ఆధ్వర్యంలో జపహోమ, పూజ, అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవకు విశిష్ట స్థానం.. స్వామివారిని దర్శిస్తే భాదల నుంచి విముక్తి లభిస్తుందని భక్తులకు నమ్మకం. ఈ వాహన సేవల్లో పాల్గొనే భక్తులు శ్రీవారి కృపాకటాక్షాలకు పాత్రులవుతారని, సకల పాపాలు తొలగిపోతాయని. జ్ఞానం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఉత్సవాల్లో భాగంగా మహానివేదన, మంత్రపుష్పం పూర్తయిన తర్వాత వేదపారాయణము, ద్రావిడ ప్రబంధము భేరిపూజ, మహానివేదన అనంతరం వాహన సేవ జరిగింది.

లేబర్ కోడ్‌తో కార్మికులకు అన్యాయం జరగనివ్వం : కెవి.రాధాకృష్ణన్

సమావేశంలో పాల్గొన్న బిఎంఎస్ అఖిల్ భారతీయ తేకా మజ్దూర్ మహాసంఘ్ అఖిల భారతీయ ప్రబారి కెవి.రాధాకృష్ణన్ తదితరులు

చిక్కడపల్లి మే 7, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్‌లోని అంశాలు ప్రతి కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ అఖిల్ భారతీయ తేకా మజ్దూర్ మహాసంఘ్ అఖిల భారతీయ ప్రబారి కెవి.రాధాకృష్ణన్ అన్నారు. గురువారం భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ అఖిల్ భారతీయ తేకా మజ్దూర్ మహాసంఘ్ కేంద్ర కార్యవర్గ సమావేశాలు యాదవ స్మృతి భవన్‌లో జరిగాయి. ఎనిమిది రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, పదాధికారులు ఈ సమావేశంలో పాల్గొని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. కెవి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో కాంట్రాక్ట్ కార్మికులు వెన్నెముక వంటి వారు. కానీ నేటికీ వారికి సరైన గుర్తింపు, సామాజిక భద్రత లభించడం లేదు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్మికుడిని సంఘటితం చేయడమే మన లక్ష్యం కావాలన్నారు. బి.ఎం.ఎస్ కర్ణాటక ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ చట్టబద్ధమైన హక్కుల సాధనలో న్యాయపరమైన పోరాటం అవసరం. కనీస వేతనం అనేది కార్మికుడి హక్కు, అది యాజమాన్యాలు ఇచ్చే భిక్ష కాదు. బోనస్ ఇతర సౌకర్యాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. ప్రతి రాష్ట్రంలో ఫెడరేషన్లు బలోపేతమైనప్పుడే కాంట్రాక్ట్ వ్యవస్థలో దోపిడీని అరికట్టగలమన్నారు. బి.ఎం.ఎస్ కర్ణాటక మాజీ అధ్యక్షులు శంకర్ సులేమాన్, మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడు కంది శ్రీనివాస్, కర్ణాటక బిఎంఎస్ మాజీ అధ్యక్షులు శంకర్ సులేమాన్స్, ఇంద్రేష్, పళని, పద్మావతి, లక్ష్మి, కర్ణాటక కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యకర్తలను మహాసంఘ్ అధ్యక్షులు కంది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సచిన్ మెంగాళే అభినందించారు.

ఘనంగా దత్తాత్రేయ స్వామి జీర్ణోద్ధరణ ప్రతిష్ఠ మహోత్సవాలు

దత్తాత్రేయ స్వామి వారి జీర్ణోద్ధరణ మహోత్సవంలో పాల్గొన్న సద్గ విజయానంద తీర్థ స్వామి.

యూసుఫ్‌గూడ మే 7 ప్రభాతవార్త :
ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని హైమావతినగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామివారి జీర్ణోద్ధర ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే గణపతి పూజ, పున్యాహవచనం, యాగశాల ప్రవేశం, మంటపారాధణ, కళశస్థాపన, అఖండ స్థాపన, నీరాజన మంత్ర పుష్పములు తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజి పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు ఆలయ సంపూర్ణ నిర్మాణ దాతలు డాక్టర్ ఎల్ భరత్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎల్ సుస్మితలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్ పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు

బండి రమేష్‌కు అభినందనలు తెలుపుతున్న గాయత్రినగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల సత్యం

యూసుఫ్‌గూడ మే 7 ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని గాయిత్రినగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల సత్యం అన్నారు. నియోజకవర్గం టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్‌కు ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించబడ్డ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

రజక సంఘం కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ దాసరి రాజు అజయ్ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, మే 7, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసరి రాజు అజయ్ కుమార్ రాష్ట్ర రజక సంఘం కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా గురువారం నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి కట్ట పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. రజక సంఘం కుటుంబ సభ్యులకు ఆర్థికంగా రాణించెల రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేల వారి ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

విద్యుత్ మరమ్మతుల సమయంలో సిబ్బంది భద్రత పాటించాలి

పరికరాలను అందచేస్తున్న బేగంబజార్ ఎ.ఇ కళ్యాణి

బేగంబజార్,మే 7 ప్రభాతవార్త:
విద్యుత్ విధి నిర్వహణలో సిబ్బంది ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బేగంబజార్ అసిస్టెంట్ ఇంజనీర్‌కళ్యాణి అన్నారు. ట్రాన్స్‌కో బేగంబజార్ డివిజనల్ పరిధిలో బేగంబజార్ విద్యుత్ సెక్షన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహించారు. విధి నిర్వహణలో సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యుత్ పనులు చేపట్టే సమయంలో సిబ్బంది విద్యుత్ పరికరాలను తప్పకుండా ఉపయోగించాలన్నారు. విద్యుత్ స్తంభాలపై పని చేసే సమయంలో స్టేఫీ బెల్ట్, చేతులకు రబ్బర్ తొడుగులు ధరించాలన్నారు. విద్యుత్ పనులు చేపట్ట సమయంలో లైన్ మీద ఉండే సిబ్బంది ముందుగా లైన్ క్లీయర్ నిర్ధారణ చేసుకోవాలన్నారు. తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. విద్యుత్, ఉద్యోగులకు సిబ్బందికి భద్రత కింద హెల్మెట్, ఎర్తరాడ్‌తోపాటు సేఫ్టీ వస్తువులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను నిర్ణయించుకుని ముందుకు సాగండి

: మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్, మే 7 ప్రభాతవార్త : ఉత్తమ ఫలితాలతో పాటు భవిషత్ లక్ష్యాలను ఉత్తమంగా రూపొందించుకోవాలని ముందుకు సాగాలని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ సూచించారు. గిరినగర్‌లోని నవజ్యోతి హైస్కూల్ పదవతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజ్యోతి హైస్కూల్ కార్మికవాడలో నెలకొల్పినా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కోసం యాజమాన్యం చేస్తున్నకృషిని అభినందించారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల ఆర్థిక, సామాజిక స్థితిగతులకు అనుగుణంగా ప్రోత్సహించి మంచిఫలితాలను సాధించడం జరిగిందన్నారు. నవజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇందిరా రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమఫలితాలతోపాటు క్రీడలతోపాటు శారీరక, మానసిక వికాసానికి ప్రత్యేక శిక్షణ ఇస్తూ అన్ని రంగాలలో తీర్చిదిద్దుతన్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇంచార్జి రామిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డిలతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశవగిరిపై శ్రీచక్ర ప్రతిష్ఠాపన మహాయజ్ఞం

కోటి శ్రీచక్ర ప్రతిష్ఠాపన పూజలను నిర్వహిస్తున్న ఎంఎస్‌జె శ్రీనివాసులు, డీఎస్పీ రుద్ర భాస్కర్ దంపతులు

చాంద్రాయణగుట్ట, మే 7, ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిపై గల చారిత్రక శ్రీ భ్రమరాంబదేవి సమేత శ్రీ చెన్నమల్లిఖార్జునస్వామి దేవస్థానంలో గురువారం శ్రీచక్ర యంత్ర ప్రతిష్ఠాపన మహా యజ్ఞం, శ్రీ దత్త హోమం, అనఘా కళ్యాణాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కాంచీపురం శ్రీ చక్రదత్త క్షేత్రం ఆధ్వర్యంలో వేద పండితుల వేద మంత్రాల మధ్య కోటి శ్రీ చక్ర ప్రతిష్ఠాపన మహా యజ్ఞం, శ్రీ లలితా సుందరి అమ్మవారి విగ్రహం దిగువన ప్రతిష్ఠించే శ్రీ పీఠం, శ్రీపాద వల్లభుల (దత్తాత్రేయ) విగ్రహం దిగువన ప్రతిష్ఠించే శ్రీ యంత్రం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ చక్ర ప్రతిష్ఠాపన మహా యజ్ఞం, శ్రీ దత్త హోమాన్ని జరిపించారు. ఈ పూజా కార్యక్రమాలలో చేవెళ్ల ఎంఎస్‌జె శ్రీనివాసులు, ఇంటెలిజెన్స్ డిఎస్‌పి రుద్ర భాస్కర్ దంపతులతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొని యజ్ఞ భగవానుడికి యజ్ఞ ద్రవ్యాలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోటి హరీష్ కుమార్ పర్యవేక్షణలో అర్చకస్వాములు అనఘా కళ్యాణాన్ని జరిపించారు. ఈ కమనీయ ఘట్టాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. మాతృమూర్తులచే సహస్రనామాలతో కుంకుమార్చన సేవ జరిగింది. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేశారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల వేదమంత్రాలతో కేశవగిరి మారుమ్రోగింది. కొండపై భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం తొనికిసలాడింది.

నిమ్స్‌లో సమగ్ర ఒబెసిటీ క్లినిక్ ప్రారంభం

ఒబెసిటీ క్లీనిక్ ప్రారంభోత్సవంలో డాక్టర్ నగరి బీరప్ప ఇతర వైద్యులు

జూబ్లీహిల్స్, మే 7, ప్రభాతవార్త:
నిమ్స్‌లో ఎండోక్రినాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఒబెసిటీ క్లినిక్‌ను గురువారం నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప ప్రారంభించారు. ఊబకాయంతోపాటు దానికి సంబంధించిన మెటాబాలిక్ వ్యాధులతో బాధపడుతున్న వారికి శాస్త్రీయ, ఆధారపూర్వక, బహుళ విభాగాల సమన్వయంతో వైద్య సేవలు అందించడం ఈ క్లినిక్ ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ, ఈ క్లినిక్ ప్రారంభం ద్వారా ఊబకాయం పై ప్రజల్లో అవగాహన పెంపు, ప్రారంభ దశలోనే చికిత్స అందించడం, సమగ్ర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం సాధ్యమవుతుందన్నారు. పాత భవనంలో 36వ నంబరు గదిలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సోమవారం నుండి శనివారం వరకు ఉంటుందన్నారు. ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ బియాట్రీ అన్నె మాట్లాడుతూ, ఊబకాయం చికిత్స శాస్త్రీయంగా, మానవీయ దృక్పథంతో, వివక్ష లేకుండా ఉండాలన్నారు. బరువు ఆధారంగా జరిగే వివక్ష, అపోహలు చాలా మంది చికిత్సకు అడ్డంకిగా మారుతున్నాయన్నారు. ఇది మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. ఊబకాయం ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన ప్రజారోగ్య సమస్యలలో ఒకటిగా మారిందన్నారు. ఊబకాయం కారణంగా టైప్2 మధుమేహం, రక్తపోటు, ఫ్యాటీ లివర్ వ్యాధి, స్లీప్ అప్నియా, వంధ్యత్వం, ఆస్టియోఆర్థరైటిస్, గుండె సంబంధిత వ్యాధులు మరియు కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సుమన, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డా.శాంతివీర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా. లక్ష్మీ భాస్కర్, డా.విజయ్ కుమార్ డా.పద్మజ, డా.శ్రవణ్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

వెల్దుర్తి, మే 7, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అవును రాజిరెడ్డి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు మాతృదేవోభవ అనే కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్‌ఇంచార్జ్ రెడ్డి తెలిపారు. సుమారు 170మంది గర్భిణులకు మాతృదేవోభవ కిట్లను అందజేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతియేటా 12,000మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమమే మా ఫౌండేషన్ లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుధాకర్‌గౌడ్, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి కార్యదర్శి నంబూద్రిగుప్తా, నాయకులు మల్లేశం, కృష్ణగౌడ్, హనుమేసా, దుర్గగౌడ్‌తోపాటు నాయకులు, గర్భిణులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ వివాదం, స్వల్ప ఉద్రిక్తత

హత్నూర, మే 7, ప్రభాతవార్త:
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ధృవపత్రాల పంపిణీ విషయంలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య వివాదం స్వల్ప ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్‌ల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు అయిన ధృవపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని హత్నూర రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై అంగన్‌వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన సర్పంచులు తమకు సమాచారం లేకుండానే మంజూరు పత్రాలు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ సర్పంచులకు, నాయకులకు మధ్యన వాగ్వివాదం చోటుచేసుకుని స్వల్ప ఉద్రిక్తతలకు దారితీసింది. పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ వాయిదా వేయాలని కాంగ్రెస్‌పార్టీ సర్పంచులు పట్టుపట్టారు. ఇళ్ల మంజూరుపత్రాల పంపిణీ వాయిదా వేస్తున్నట్లు మండల పరిషత్ అధికారులు పేర్కొనడంతో, ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముందుగా నిర్ణయించిన ప్రకారం పంపిణీ చేయకుండా అకస్మాత్తుగా ఎలా వాయిదా వేస్తారని అధికారులను ప్రశ్నించి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అక్కడే బైఠాయించారు. అక్కడి నుంచే ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి జిల్లా అధికారులను ఫోన్లో సంప్రదించి అకస్మాత్తుగా ఎలా వాయిదా వేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి విలేకరులతో మాట్లాడారు. ముందుజాగ్రత్తచర్యగా పటాన్‌చెరు డిఎస్పి ఆధ్వర్యంలో జిన్నారం సిఐ, హత్నూర ఎస్ఐ, పోలీసు అదనపు సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన టిఎన్జీవో నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా నియామకమైన టి.ఎల్. సంగీతను టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో సంఘ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

జివో నెంబరు 7ను తక్షణమే రద్దు చేయాలి

సైఫాబాద్, మే 7, ప్రభాతవార్త:
విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జివో నెంబరు 7ను రద్దుచేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం (పిడిఎస్‌యు) డిమాండ్‌చేసింది. ఫీజుల నియంత్రణచట్టాన్ని తక్షణమే అమలుచేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఎస్.రాకేష్ తదితరులు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో కోరారు.

లూకా వెల్నెస్ స్పాపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మే 7, ప్రభాతవార్త:
బంజారాహిల్స్‌లోని లూకా వెల్నెస్ స్పాపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ ఎస్సై విజయ్ కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10 లోని లూకా వెల్నెస్ స్పాపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా స్పా కొనసాగుతున్నట్లు గుర్తించారు. హైకోర్టు మార్గదర్శకాల ఉల్లంఘనతోపాటు అర్హత కలిగిన సిబ్బంది లేకపోవడం, రిజిస్టర్ల నిర్వహణలోపం, భద్రతాచర్యలు లేకపోవడం, నియంత్రణపరమైన లోపాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో స్పా యజమాని సాయి తరుణ్‌పై కేసు నమోదు చేయగా అతను పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మేనేజర్ శివ కోటేశ్వర్‌రావుపై కేసు నమోదు చేశామన్నారు.

రూ. 1.50 లక్షల అనధికార లావాదేవీలు

జూబ్లీహిల్స్, మే 7, ప్రభాతవార్త: అమెజాన్ పే ఖాతాకు అనుసంధానమై ఉన్న క్రెడిట్ కార్డుల నుంచి తనకు తెలియకుండానే రూ. 1.50 లక్షలు ఉపయోగించినట్లు ఒకరు ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఓయూ కాలనీలో నివసించే అశోక్‌కుమార్ తమరానకు చెందిన అమెజాన్ పే ఖాతాకు ఎస్బీఐ, ఐసిఐసిఐ క్రెడిట్ కార్డులు అనుసంధానించి ఉన్నాయి. కాగా ఆయా కార్డుల నుంచి ఈ నెల 4న రూ. 1.50లక్షల అనధికార లావాదేవీలు జరిగినట్లు ఈ నెల 5న గుర్తించాడు. ఆయా లావాదేవీలతో ఆపిల్ యాప్ స్టోర్ కోడ్‌లను కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీంతో కార్డులను బ్లాక్ చేయడమే కాకుండా అమెజాన్‌కు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ పత్రాలు సృష్టించిన 11 మందిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మే 7, ప్రభాతవార్త:
నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నించిన పదకొండు మందిపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట తహసిల్దార్ పరిధిలోని సర్వే నంబరు 219, 220లోని దాదాపు 1300ల చదరపు గజాల భూమి బంజారాహిల్స్‌కు చెందిన విమల్‌కుమార్ సింగ్ పేరుతో 1983లో రిజిస్టర్ సేల్ డీడ్‌గా ఉంది. కాగా ఈ స్థలంపై నకిలీ, కల్పిత పత్రాలు సృష్టించి, ఆస్తిపై కొందరు తప్పుడు యజమాన్యాన్ని క్లెయిమ్ చేశారు. ఆయా పత్రాలను ఉపయోగించి జీహెచ్ఎంసీ నుండి నిర్మాణ అనుమతులు పొందడాన్ని గుర్తించిన విమల్‌కుమార్‌సింగ్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఆయా అనుమతులను రద్దు చేసింది. అయినప్పటికి నిందితులు స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించడమే కాకుండా విమల్‌కుమార్‌సింగ్‌ను బెదిరించారు. ఆయన ఫిర్యాదు మేరకు అహ్మద్‌బీ, హబీబున్నీసా, హమీదున్నీసా, ఖమరున్నీసా, మెహరున్నీసా, మహమ్మద్ షబ్బీర్, తాజున్నీసా, మహమ్మద్ షకీర్, ఖాజా మొయినుద్దీన్, తాహెర్ అలీ, మహమ్మద్ మతీన్‌లపై 329(3), 318(2), 336(3), 340(2), 351(2) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు అమలులో అంగన్‌వాడీలది కీలక పాత్ర

-టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, మే 7, ప్రభాతవార్త:
ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయడంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలది కీలకపాత్ర అని టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని మహిళాప్రాంగణంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమంలో నిర్మలాజగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ అందించారు. ఈసందర్భంగా నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు పక్కాగా అమలుచేసే విషయంలో అంగన్‌వాడీలది కీలక పాత్ర అన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆన్‌లైన్ సేవలు పక్కాగా అమలుచేసి సంగారెడ్డి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కౌన్సిలర్‌లు సంగీత మహేష్, శ్రీకాంత్ గౌడ్, సిడిపివోలు చంద్రకళ, జయరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌లో ఉత్సాహంగా వేసవి శిక్షణ

చెస్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

విద్యార్థులకు మెళకువలు నేర్పుతున్న చెస్ సంఘం ప్రెసిడెంట్ కె.ఎస్ ప్రసాద్ తదితరులు

హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త: ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం మొదలైంది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈసీ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ గురువారం ఉదయం శిబిరాన్ని ప్రారంభించారు. చెస్, యోగా శిబిరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ (శాట్), తెలంగాణ చెస్ సంఘం సహకారంతో చిన్నారులు యోగా, చెస్‌లో మెళకువలు నేర్చుకుంటున్నారు. చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ వ్యక్తిగతంగా చిన్నారులకు చదరంగంలో శిక్షణ ఇస్తున్నారు. త్వరలోనే పెయింటింగ్‌లో కూడా శిబిరం మొదలవనుంది.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

మంత్రి పొన్నంను కలిసిన బొమ్మ శ్రీరామ్

హుస్నాబాద్ రూరల్, మే 7, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మున్నూరు కాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రభుత్వం మున్నూరు కాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని నియమించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సమాజ హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.

కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి : ఎపిఎం

మాట్లాడుతున్న ఎపిఎం శ్రీనివాస్

నంగునూర్, మే 7, ప్రభాతవార్త : ప్రతి గ్రామంలో కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఎపిఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో ఎంపిడివో మహబూబ్ అలీ అధ్యక్షతన కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాల బాలికలను 10 మంది సభ్యులతో సంఘాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాల్లో చేరిన సభ్యులకు ఆరోగ్యంపైన పోషకాహార లోపంపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్య, వృత్తి నైపుణ్యాలపైన శిక్షణ ఇవ్వడంతోపాటు సైబర్ నేరాలు, బాల్య వివాహాలు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు, ఆర్థిక సాధికారతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ ఉదయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, ఐసిడిసి రజిత, విద్యాశాఖ బాలమల్లు, సెర్ప్ సీసీలు, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ తోట తిరుపతికి సన్మానం


ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న దృశ్యం

బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త : బెజ్జంకి డా॥బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు పొట్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన తోట తిరుపతిని పోలీసుస్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లింగాల రాజ్‌కుమార్, బోనగిరి లక్ష్మణ్, బోనగిరి లింగం, బోనగిరి మహేందర్, కొత్త రాజ్‌కుమార్, లింగాల శ్రీనివాస్, జంగిటి భీమయ్య, లింగాల వెంకటేష్, ఉప్పులేటీ బాబు, అంతగిరి ప్రవీణ్, జుట్టు బాబు, బోనగిరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన


కార్యక్రమంలో ఏడీఈ వెంకటితో రైతులు

చేర్యాల, మే 7, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పీఎం కెయూఎస్‌యూఎం పథకం, సోలార్ విద్యుత్ వినియోగంపై విద్యుత్ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. గురువారం చేర్యాలలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఏడీఈ వెంకటి రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పీఎంకెయూఎస్‌యూఎం పథకం ద్వారా రైతులు 7.5 కిలోవాట్ల వరకు సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని, ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్‌ద్వారా 5హెచ్‌పీ మోటర్‌ను రోజుకు సుమారు 10 గంటల వరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ డిస్కంలకు విక్రయించి నెలకు సుమారు రూ.2వేల వరకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఏఈ కిరణ్,రూరల్ ఏఈ కనకయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ దుకాణా సముదాయాలు ప్రారంభం

చేర్యాల, మే 7, ప్రభాతవార్త : చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారుల సౌకర్యార్థం 20 దుకాణ సముదాయాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మార్కెట్ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మరింత మంచి వేదిక లభించనుందని, రైతులు తమ ఉత్పత్తులను సులభంగా మంచిధరలకు అమ్ముకోవడానికి వ్యాపారులు సౌకర్యవంతమైన వాణిజ్యం చేసుకోవడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్‌పర్సన్ ఉమా కౌన్సిలర్లు పోతుగంటి ప్రసాద్, వెలగల దుర్గయ్య కాంగ్రెస్, బిఆర్ఎస్ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పెట్టిన ముహూర్తానికే ప్రారంభించాలి.. కాంగ్రెస్ నేతల వాగ్వాదం

వ్యవసాయ మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయా ప్రారంభాన్ని పెట్టిన ముహూర్తానికి ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు మార్కెట్ సెక్రటరీతో వాగ్వాదానికి దిగారు. దీంతో కొంత సేపు కాంగ్రెస్ నాయకుల సెక్రటరీ మధ్య వాగ్వాదం నెలకొంది.


దుకాణా సముదాయాల ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

మోదీ బహిరంగ సభకు భారీగా తరలిరండి

బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్

మాట్లాడుతున్న శంకర్

హుస్నాబాద్ టౌన్, మే 7, ప్రభాతవార్త

శిశుమందిర్ పాఠశాలలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అధ్యక్షతన మోదీ బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్, మోదీ బహిరంగ సభ జిల్లా ప్రభారీ రంజిత్ మోహన్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బైరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచ వేదికపై భారత్‌ను విశ్వగురువు స్థానంలో నిలపడానికి మోదీ కృషి చేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పేదలు, రైతులు, యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈసభకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున జనసమీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మోదీ బహిరంగ సభ టౌన్ ఇన్‌చార్జ్ కోమటి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి, సెన్సార్ బోర్డు సభ్యుడు లక్కిరెడ్డి తిరుమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు స్వరూప, పట్టణ ఉపాధ్యక్షుడు నాగార్జున్, వెంకటేష్, కార్యదర్శి ఆకోజు అరుణ్‌కుమార్, కోశాధికారి బుర్ర రాజు, మహిళా నాయకురాళ్లు శారద, మణెమ్మ, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ నారోజు నరేష్, నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, రవి, సమ్మయ్య, వి.అనంతస్వామి, నర్సయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త : అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గురువారం కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హైమవతికి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి, కమిటీ సభ్యులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి అరుణ్ కుమార్, కమిటీ సభ్యులు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి మాట్లాడుతూ జీవో 252లో పొందుపరిచిన కొన్ని నిబంధనల వల్ల అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు రావడం లేదన్నారు. జీవోతో సీనియర్ జర్నలిస్టులకు నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకొని జీవోను కొంత సరళతరం చేసి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేసేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల విన్నపాన్ని రాష్ట్ర సమాచార కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని రాష్ట్ర కమిషనర్‌కు లేఖ రాయాలని డిపిఆర్ఓ రవికుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు ఐత శ్రీనివాస్, ముంజ గిరి, సతీష్, వంశీధర్, మహిపాల్‌రెడ్డి, పంగ రాజు పాల్గొన్నారు.

పట్టణ ఎస్ఐగా లవకుమార్ బాధ్యతల స్వీకరణ

జహీరాబాద్, మే 7 ప్రభాతవార్త : జహీరాబాద్ పట్టణ ఎస్సై కె.వినయ్ కుమార్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన స్థానంలో నూతన పట్టణ ఎస్సైగా లవకుమార్ నియమితులయ్యారు. బదిలీపై వచ్చిన ఎస్సై లవకుమార్ బుధవారంరాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. కాగా, బదిలీ అయిన ఎస్సై వినయ్‌కుమార్ ను సంగారెడ్డి వేకెన్సీ రిజర్వ్‌కు రిపోర్ట్‌చేయాలని అధికారులు ఆదేశించారు. ఎస్సై లవకుమార్ వట్టిపల్లి పోలీస్ స్టేషన్ నుండి జహీరాబాద్‌కు బదిలీపై వచ్చారు. గతంలో ఆయన ఝరాసంగం, హద్నూర్ ప్రాంతాల్లో ఎస్సైగా విధులు నిర్వహించారు.

సిఐ, ఎస్ఐల అవినీతిపై విచారణ జరపాలి

కాంగ్రెస్ నేత గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కొండాపూర్ మే 7, ప్రభాతవార్త : కేసుల పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్న సీఐ సుమన్‌కుమార్, ఎస్ఐ సోమేశ్వరిలపై వెంటనే విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత, వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తొగర్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌ను సెటిల్‌మెంట్ల అడ్డాగా మార్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. తొగర్‌పల్లి శివారులో నిర్మిస్తున్న కంపెనీ విషయంలో ప్రశ్నించగా తనపై పీడీ యాక్ట్ పెడతామని, 90 కేసులు బుక్ చేస్తామని బెదిరించారని చెప్పారు. స్టేషన్‌కు పిలిచి గంటల తరబడి కూర్చోబెట్టి అవమానించారని, స్థానిక ప్రజలకు పనులు ఇవ్వకుండా బయటి వారిని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కొందరి కేసుల్లో భారీగా డబ్బులు తీసుకుని సెటిల్‌మెంట్‌లు చేశారని ఆరోపించారు. సీఐ, ఎస్ఐల అక్రమాలపై డీజీపీ, ఎస్పీ, ఏసీబీ అధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేశం, పాపి రాజ్, పోచయ్య, వరుణ్ కుమార్, సంతోష్, కిరణ్, బాలు, రాములు, ఫరీద్, జాంగిర్, ఫకీర్, భవాని శంకర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

చుక్కా రాములు సన్మానిస్తున్న దృశ్యం

కిర్బీ పరిశ్రమలో చారిత్రాత్మికమైన వేతన ఒప్పందం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు

పటాన్‌చెరు, మే 7, ప్రభాతవార్త: పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బీ పరిశ్రమలో సిఐటియు ఆధ్వర్యంలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం సాధించామని, ఈ పరిశ్రమలో 117 మంది క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయించడం జరిగిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు. వేతన ఒప్పందం సందర్భంగా గురువారం జరిగిన పరిశ్రమ గేట్ మీటింగ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాస్ సాలరీలోరూ.10,545, సిటీసిలో రూ.12,486 నెల వేతనంలో ఒక్కో కార్మికుడికి కిర్బి పరిశ్రమ చరిత్రలోనే పెంపుదల సాధించామన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఒక నెల గ్రాస్ శాలరీ పెంచమన్నారు. ఎద్యుకేషన్ అలవెన్స్, సర్వీస్ అవార్డ్స్, నైట్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ అలవెన్స్, హార్డ్ షిఫ్ట్ అలవెన్సు పెంచామని తెలిపారు. ఈ చారిత్రాత్మక వేతన ఒప్పందం సందర్భంగా పరిశ్రమ కార్మికులు చుక్క రాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్, గౌరవ అధ్యక్షులు కె.రాజయ్య, జనరల్ సెక్రటరీ వి.ఎస్ రాజు పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆహ్వానిస్తున్న గీతం

పటాన్‌చెరు, మే 7 ప్రభాతవార్త : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ హ్యూమా నిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(జీఎస్‌హెచ్ఎస్) 202627 విద్యా సంవత్సరానికిగాను మానవీయ, సాంఘిక యుజి, పిజి, పిహెచ్‌డి కోర్సులలో ప్రవేశాలకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని ఆస్కూల్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్‌థరు గురువారం వెల్లడించారు. జాతీయ లేదా రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటు అయ్యే స్కోర్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, అలాగే గీతం ప్రవేశ పరీక్ష (గాట్2026)ద్వారా అర్హత సాధించవచ్చని ఆయన తెలియజేశారు. మూడోదశ ప్రవేశపరీక్ష ఈనెల 17న జరుగుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను మే 14వ తేదీలోగా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో సమర్పించవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుని, మే 17న జరిగే ప్రవేశ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఇతరత్రా సమా చారం కోసం గీతంను సందర్శించాలని, లేదా 888 4984 000ను సంప్రతించాలని సూచించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహకారం

కొల్చారం, మే 7 ప్రభాతవార్త : పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన సదాల సహదేవ్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని సర్పంచ్ పాతూరి దయాకర్‌గౌడ్ పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ప్రజలు సర్పంచ్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

పిఎసిఎస్ చైర్మన్ నాగురి మనోహర్‌కు సన్మానం

కొల్చారం మే 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం(పీఏసీఎస్) చైర్మన్‌గా నాగురి మనోహర్‌ను ప్రభుత్వం తిరిగి కొనసాగించిన సందర్భంగా మిత్రబృందం తరఫున జూలకంటి సంగమేశ్వర్ సన్మానం నిర్వహించారు. సందర్భంగా పలువురు రైతులు, మిత్రులు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరావు, సిద్ధి రాములు, చెన్నయ్య, రాజిరెడ్డి, అశోక గౌడ్, నజీర్, పోచయ్య, రాములు, రాయగిరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న జూలకంటి సంగమేశ్వర్ తదితరులు

ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ మార్కెట్ యార్డు ఎదుట బిజెపి నాయకుల ధర్నా

గజ్వేల్ టౌన్, మే 7 (ప్రభాతవార్త):

పొద్దుతిరుగుడు, ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చి నెలలు గడుస్తున్నా అధికారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని కిసాన్ మోర్చా సిద్దిపేటజిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ, 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. గురువారం గజ్వేల్ మార్కెట్ యార్డువద్ద బైఠాయించి ధర్నానిర్వహించి మార్కెట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల్లోని రైతులు పండించిన పొద్దుతిరుగుడు, వరి ధాన్యాలను మార్కెట్‌కు తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో గొంజలు మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు వరి ధాన్యాన్ని పండిస్తే కనీస మద్దతు ధర ఇవ్వలేమని ప్రభుత్వం, అధికారులు చెబితే వారి మాటలను నమ్మి రైతులు పొద్దుతిరుగుడు పంటలను పండిస్తే ఆ పంటలను కొనలేక కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు రైతులను ఏడిపిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

మార్కెట్ యార్డు ముందు ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

రైతుబంధు, రైతుభరోసా రైతులకు ఇవ్వకున్నా అప్పులు తీసుకువచ్చి పంటలను పండిస్తున్నారని దేవుని దయతో పంటలు బాగా వచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తలేదని, పండించిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని దీనస్థితిలో రైతు ఉన్నాడని అన్నారు. రైతుగోస తగిలి ఖచ్చితంగా ప్రభుత్వం పతనం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నత్తి శివ కుమార్, వెంకట్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, రాజశేఖర్‌రెడ్డి, కరుణాకర్, పవన్ కుమార్, తలారి రాజు, జోడు ప్రకాష్, నరేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

అక్కన్నపేట, మే 7, ప్రభాతవార్త : మండలంలోని మల్చేరుతండా గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు, ఐకేపీ సెంటర్‌లో పనిచేస్తున్న హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలు, ఐకేపీ సెంటర్ హమాలీలు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పాములపర్తిలో పశువైద్య శిబిరం

మర్కుక్, మే 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. ఉద యం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, ఈ శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. పాడి రైతులు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

గూడెం గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీకాంత్

బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని గూడెం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాలాల పర్శరాములు, వార్డు సభ్యులు బోనాల రమేష్, మంకాల సుగుణ, బోనాల లక్ష్మీ, నూనె రవి, నారెడ్డి శ్రీనాథ్, గూడెల్లి స్వప్న, పంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

పేదలకు అండగా జిఎంఆర్ ఫౌండేషన్

మనూర్, మే 7 ప్రభాతవార్త: షార్ట్‌సర్క్యూట్‌తో ఇటీవల ఇల్లు కాలిపోయి దీనావస్థలో ఉన్న మండలపరిధిలోని రానాపూర్ గ్రామానికి చెందిన దుమ్మ గుండయ్య కుటుంబానికి జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం నిత్యావసర సరుకులు అందచేశారు. దుమ్మ గుండయ్య కుటుంబం ఆర్థిక అవస్థల్లో కూరుకుపోతున్నట్లు తెలుసుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గుబ్బివ మచ్చేందర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు నిత్యావసర సరుకులు పంపిణీచేసేలా చర్యలు తీసుకు న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటరావుపటేల్, యువనాయకులు పవన్‌కుమార్, హనుమారెడ్డి, గోపాల్, డి.సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, పండరీరెడ్డి పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, జిల్లా వ్యవసాయశాఖ సహకారంతో రానున్న వానాకాలం సాగుకై రైతులను సమాయత్తం చేయడం కోసం, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సరిత యూరియా వినియోగం, రసాయనాల అవసరాన్ని నేల సంరక్షణ,పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. డాక్టర్ డి.శ్వేత రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్ మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉప సర్పంచ్ కిష్టయ్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

దాడులు, బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరు

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తిని తిరుపతిగౌడ్

కోహెడ/బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త : దాడులు, బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తిని తిరుపతిగౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బిజెపి శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో శాంతిభద్రలు పూర్తిగా అదుపుతప్పాయని ప్రజాస్వామ్యంపై బిజెపి బహిరంగ దాడులు ప్రారంభించిందని మండిపడ్డారు. పట్టపగలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి అంటే ఇది సాధారణ ఘటన కాదన్నారు. ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారితోపాటు వెనుకుండి ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్న బిజెపి : మహిపాల్‌రెడ్డి

బిజెపి రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తుందని బిఆర్ఎస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. బెదిరింపులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరన్నారు. కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంపై బిజెపిశ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. బిజెపి గూండాగిరిని ప్రజలు తిప్పికొట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

దాడిని ఖండించిన ఎంఎంసి మాజీ డైరెక్టర్...

కాగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎలా శేఖర్‌బాబు తెలిపారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ

సదాశివపేట మే 7 ప్రభాతవార్త : సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సేవలను మరింత ఆధునికీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా కంబాలపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు పెద్ద గొల్ల లక్ష్మి ్మ, తలారి లక్ష్మి ్మలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. టీజీఐసీ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి చేతుల మీదుగా సెల్‌ఫోన్లు అందజేయడం జరిగింది. ప్రభు త్వం అందించిన ఈ సౌకర్యంతో అంగన్‌వాడీ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని టీచర్లు తెలిపారు.


సెల్‌ఫోన్ అందుకున్న అంగన్‌వాడీ టీచర్లు

ఖాన్‌జమాల్‌పూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ఖాన్‌జమాల్‌పూర్‌లోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె.భానూరేఖ, డాక్టర్ వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పంటలకు సోకే తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రీయ సూచనలుచేశారు. పంటలమార్పిడి విధిగా చేయాలన్నారు. యూరియా వినియోగం తగ్గించాలని, భూసారపరీక్షల ఆధారంగా ఎరువులువాడితే సాగుఖర్చులు తగ్గుతాయని, దిగుబడులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎఈఓ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

దత్తపీఠం ఆశ్రమ వార్షికోత్సవాలు

న్యాల్‌కల్, మే 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామ శివారులోని శ్రీ విశ్వానందగిరి మహారాజ్ ఆశ్రమం (దత్తపీఠం) 23వ వార్షికోత్సవ ఉత్సవాలు ఈ నెల 10వతారీఖునుంచి ప్రారంభంకానున్నాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో ఈ నెల 5వ తేదీ నుంచి ఆయా గ్రామాల భజన మండలి సభ్యులతో భజనకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 12న పునఃపూజ కార్యక్రమం, విశాలాక్షి సమేత కాశీవిశ్వనాథుడి కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ (అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌ల ఆశీస్సులతో కొనసాగే వార్షికోత్సవాలకు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలోని ఆయా ఆశ్రమ పీఠాధిపతులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

సౌర విద్యుత్‌తో అదనపు ఆదాయం

-విద్యుత్ ఎఈ సతీష్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న విద్యుత్ ఎఈ సతీష్‌కుమార్

మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని రైతువేదికలో రైతువారోత్సవాలను పురస్కరించుకుని సౌర విద్యుత్ ప్లాంట్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఏఈ సతీష్ కుమార్ మాట్లాడుతూ సౌర విద్యుత్‌ప్లాంట్‌ల ఏర్పాటుతో స్వీయవినియోగంతోపాటు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్లలో సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే పిఎం సూర్యఘర్ పథకంలో 80శాతం వ్యవసాయ భూముల్లో పిఎం కుసుమ్ పథకంలో 7.5కిలోవాట్ల యూనిట్‌కు 60శాతం రాయితీ లభిస్తుందన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ రాజు, ఎఈఓ కన్నీస్‌బేగం, అనిల్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ పాలకవర్గాల బాధ్యతల స్వీకరణ

-రంగంపేట సొసైటీ చైర్మన్‌గా అరిగే రమేష్‌కుమార్ బాధ్యతలు



సొసైటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కొల్చారం, మే 7, ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) గత పాలకవర్గాలకు తిరిగి బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు తీర్పు వెలువడటంతో, ప్రభుత్వం గత పాలకవర్గాలను కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం మేరకు కొల్చారం మండలవ్యాప్తంగా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా అరిగే రమేష్‌కుమార్, వైస్‌చైర్మన్‌గా మోత్కు మల్లేశం, పాలకవర్గ డైరెక్టర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. సంఘం సిఈఓ నవీన్, హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుల ప్రతులను పాలకవర్గ సభ్యులకు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని సంఘం పరిధిలోని సర్పంచులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవితేజరెడ్డి, సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు గోపిగారి దుర్గేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, జనార్ధన్, సంగమేశ్వర్, రమేష్, సాయిలు, జీవయ్య, మాజీ వైస్ ఎంపిపి ఆల్లు మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, సంగయ్యపేట సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పుర్రె ప్రభాకర్, గంగయ్య, సుభాష్, రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

-రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సిఈఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సంఘం అడిషనల్ సిఈవో

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అప్‌కమింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సిఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఈఆర్ఓ రాజేందర్, 7మంది ఎఈఆర్ఓలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈఆర్వో, ఎఈఆర్వోలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బిఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మున్సిపల్ కార్మికుల సమ్మె

స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకుంటున్న మున్సిపల్ కార్మికులు

జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికులకు రావాల్సిన పిఎఫ్, ఈఎస్ఐ నిధులను వారి ఖాతాల్లో జమచేయడంతో గత నాలుగురోజులుగా కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె ముగిసింది. సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టిన మున్సిపల్ కార్మికులు తమ డిమాండ్ల సాధనలో విజయాన్ని సాధించారు. ఈమేరకు మున్సిపల్ అధికారులు కార్మికులకు రావాల్సిన రూ.1.33 కోట్ల పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వారి ఖాతాల్లో జమచేశారు. పిఎఫ్, ఈఎస్ఐ నిధులు జమచేసిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు సిఐటియు నాయకులు, కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్లు నెరవేరడంతో కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్‌తో కలిసి స్వీట్లుపంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విధుల్లో తిరిగి చేరారు.

ముదిమాణిక్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ముదిమాణిక్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

పుల్‌కల్, మే 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ శేఖర్, డాక్టర్ ఉత్తేజ్‌లు మాట్లాడుతూ పంటల్లో యూరియా, ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించాలని, ఫలితంగా సాగుఖర్చులు తగ్గుతాయని, మట్టికి ఆరోగ్యం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా పచ్చి ఎరువు, పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్‌ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించి రైతులు లేవనెత్తిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు.

చెరువుల రక్షణకు చర్యలు

గజగట్లపల్లిలో నాలాను పరిశీలిస్తున్న డిఎల్పీఓ, అధికారులు

చిన్నశంకరంపేట, మే 7, ప్రభాతవార్త:

చెరువుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిఎల్పీఓ సురేష్ బాబు తెలిపారు. గురువారం మండలపరిధిలోని గజగట్లపల్లిలోని పటేల్ కుంటను ఆయన పరిశీలించారు. వర్షాలు కురిసిన ప్రతిసారి కుంటలోని నీరు ఇళ్లలోకి వస్తున్నాయని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా డిఎల్పీఓ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎవరైనా చెరువులు, కుంటలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపివో వినోద్, పిఆర్ ఎఈఈ జీషాన్, ఇరిగేషన్ ఎఈ వాసుదేవ్, సర్పంచి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 7, ప్రభాతవార్త:

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే ట్రక్‌షీట్లు జెనరేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిల్లర్లు కొనుగోలుచేసిన మొత్తం ధాన్యాన్ని కచ్చితంగా దింపుకోవాలని, ధాన్యం స్వీకరించిన అనంతరం మిల్లర్ల నుండి అక్నాలెడ్జ్‌మెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తేమశాతం కొలిచే యంత్రాలు, గన్నిబ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు నిర్ణీత గడువులోగా చెల్లింపులుజరిగేలా చర్యలుతీసుకోవాలని, కొనుగోళ్లలో ఎలాంటిజాప్యానికి తావివ్వకూడదని స్పష్టంచేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, జిల్లా పౌరసరఫరాల అధికారి, డిఎం సివిల్‌సప్లై, డిఆర్‌డిఓ, మార్క్‌ఫెడ్, జిల్లా సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు...

పటాన్‌చెరు, మే 7, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి నీలం మధుముదిరాజ్ విజ్ఞప్తిచేశారు. సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సంబంధిత సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు. పటాన్‌చెరులో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమే లక్ష్యంగా, కేంద్ర ఎన్నికలసంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అత్యంత పకడ్బందీగా అమలుచేయాలని నీలం మధు కోరారు. అక్రమ ఓట్లను గుర్తించి తక్షణమే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలకపాత్ర పోషించే బిఎల్ఓల తీరుపై ప్రత్యేక దృష్టిసారించి, బిఎల్ఓలు కేవలం కార్యాలయాల్లో కూర్చుని జాబితా తయారుచేయకుండా, ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్‌ను కోరారు.

గుమ్మడిదలలో రైతు వారోత్సవాలు నిర్వహణ

రైతులతో మాట్లాడుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

గుమ్మడిదల, మే 7, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కానుకుంట రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రాల్లో సౌర విద్యుత్ వినియోగం, దాని ప్రయోజనాల గురించి ఎలక్ట్రికల్ ఎఈ రవీందర్ రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ పరికరాల వినియోగం, ప్రభుత్వ సబ్సిడీలపై వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కానుకుంట రాంరెడ్డిబావి సర్పంచులు పెంటారెడ్డి, మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, ఎఈఓ అస్మితతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల్లో అకాడమీ చిన్నారుల నృత్యప్రదర్శన

బహుమతులు అందుకుంటున్న డాన్స్ అకాడమీ చిన్నారులు

రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త:

పుణ్యక్షేత్రాలైన అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల్లో తిరుపతి శ్రీసాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, వైగాజ్ ఆర్టిస్ట్ ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో ఈ నెల 5,6వ తారీఖులలో నిర్వహించిన కూచిపూడి నృత్యకళాప్రదర్శనలో రామచంద్రాపురంలోని దేవిశ్రీ చైతన్య లహరి కూచిపూడి డాన్స్ అకాడమీ చిన్నారులు మన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా చేసిన ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలకు మంత్రముగ్ధులైన ఆహూతుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. డాన్స్ అకాడమీ గురువు మంజుల పద్మజ ఆధ్వర్యంలో 10మంది చిన్నారులు ప్రదర్శనలు ప్రదర్శించి ప్రశంసలు అందుకోవడం పట్ల అకాడమీ బాధ్యులు ఆనందం వ్యక్తంచేస్తూ చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుత్‌శాఖ పనులపై రైతులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎలక్ట్రిసిటీ ఎఈ రాకేష్

చిలిపిచెడ్, మే 7, ప్రభాతవార్త:

రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజులు కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్‌శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వివరించడం జరిగింది. అదేవిధంగా కేంద్రప్రభుత్వ పథకాలైన పిఎం కుసుమ్, పిఎం సూర్యఘర్ పథకాలను రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయంలో సాంకేతిక, ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాడకం, వాటి సబ్సిడీ వివరాలు, డ్రోన్స్ ఉపయోగం వలన రైతులకు సమకూరే లాభాలు ఈ సమావేశంలో వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఎఈ రాకేష్, ఎవో రాజశేఖర్‌గౌడ్, ఎఈఓ కృష్ణవేణి, రైతులు విశ్వంబరుస్వామి, గోపాల్‌రావు, సర్పంచులు సుధీర్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గుమ్మడిదల, మే 7, ప్రభాతవార్త:

గుమ్మడిదల మండల, మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులకు చెందిన 26మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన రూ.26 లక్షల విలువైన చెక్కులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గురువారం పంపిణీచేశారు. గుమ్మడిదల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆడపిల్లపెళ్లి కుటుంబాలకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకాలు కీలకంగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యగోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ పరమేశం, ఎంపిడివో ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బోరును ప్రారంభించిన సర్పంచ్

బోరువెల్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజు

మొగుడంపల్లి, మే 7, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన బోర్ వెల్‌ను గురువారం గ్రామ సర్పంచ్ రాజు ప్రారంభించారు. 1వ వార్డులో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు వార్డు ప్రజల వినతి మేరకు వార్డులో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించామని సర్పంచ్ రాజు వివరించారు. గ్రామస్థులు తాగునీటి సమస్యను ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని సర్పంచ్ రాజు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ప్రధాని శంకుస్థాపన



జహీరాబాద్ నిమ్జ్‌లో ఏర్పాటుకానున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:

జహీరాబాద్ సమీపంలో అభివృద్ధి చెందుతున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్)లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. నిమ్జ్ పరిధిలో మొత్తం 12,300 ఎకరాల్లో పరిశ్రమల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. ఇప్పటివరకు 5 వేల ఎకరాలకు పైగా భూమిని రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం చెల్లించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తొలి దశలో 3,245 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2,369 కోట్లు కేటాయించాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.596 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.620 కోట్లు కాగా, మిగిలిన నిధులను ఎస్పీవీ రుణాల ద్వారా సమీకరించనున్నారు. స్మార్ట్ సిటీ ఏర్పాటు ద్వారా రూ.15,600 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి ప్రాజెక్టును పూర్తిచేసి సుమారు 1.74 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌కు సమీపంలో, జాతీయరహదారి 64కు అనుసంధానంగా నాల్కల్, జహీరాబాద్ మండలాల పరిధిలోని 17 గ్రామాల్లో ఈ నిమ్జ్ స్మార్ట్ సిటీ అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే రహదారులు సహా పలు మౌలిక సదుపాయాల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందనుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు సబ్సిడీ

ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, మే 7, ప్రభాతవార్త:

ఇంటికి, వ్యవసాయబావుల వద్ద సరిపడా విద్యుత్‌ను వినియోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న పిఎం సూర్యఘర్ యోజన, పిఎం కుసుమ్ యోజనను గృహ వినియోగదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అర్బన్ ఎఈ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలలో భాగంగా గురువారం మందపల్లిలో పిఎం సూర్య ఘర్ యోజన, పిఎం కుసుమ్ యోజనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, సౌరశక్తి వినియోగం, రైతులకు అదనపు ఆదాయం కల్పించేడమే పథకాల ఉద్దేశ్యమన్నారు. పిఎం సూర్యఘర్ యోజనలో భాగంగా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందన్నారు. పిఎం కుసుమ్ యోజనలో భాగంగా రైతులకు సబ్సిడీపై సౌరశక్తి ఆధారిత వ్యవసాయ మోటార్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ శ్రీలత, ఇన్‌చార్జి సర్పంచ్ కిష్టయ్య, ఎఓ శ్రీనాథ్, ఎఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశీర్వాదంతో ప్రజలంతా బాగుండాలి

-గణ్యతాండలో విగ్రహప్రతిష్ఠలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



విగ్రహప్రతిష్ఠలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్, మే 7, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని భక్తి మార్గం వైపు నడవాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చిలిపిచెడ్ మండలంలోని గణ్యాతాండ గ్రామ పంచాయతీలో మూడు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని భక్తిమార్గం వైపు నడవాలన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవాలైన సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవార్లను ప్రతి ఒక్కరూ పూజించాలన్నారు. ఈ మహోత్సవానికి రావడం తన అదృష్టమని తండాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తండాలో ముఖ్య సమస్య భూములు ఉన్న కూడా పట్టా పాసు పుస్తకాలు లేకపోవడం బాధాకరం అని, పాసుబుక్కుల విషయం రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, ఆ సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని, అన్నిరకాలుగా తండా అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, గణ్యాతండా సర్పంచ్ నీలా పాండు, బిఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి, రాజిరెడ్డి, విట్టల్, శంకర్, యాదగిరి, బలవంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.